ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

# నిజామాబాద్ జిల్లా ఉద్యమ కవిత్వం ఒక పరిశీలన

**బాదరవేణి మహిపాల్**

పి.జి.టి.తెలుగు, అతిథి ఉపాధ్యాయుడు, తెలంగాణ ఆదర్శ పాఠశాల ధర్పల్లి,జిల్లా: నిజామాబాద్, చరవాణి:7893403004, mahipal.badaraveni@gmail.com

Article Received: 08/04/2026

Article Accepted: 03/05/2026

Published Online: 04/05/2026

DOI:10.53414/Sahithyatharangini.2025.3228

**I.వ్యాస సంగ్రహం:**

తెలంగాణ ఉద్యమంలో కవులు తమ కవిత్వంతో ప్రజల కళ్లు తెరిపించారు. వనరుల దోపిడీని, సాంస్కృతిక వివక్షను అక్షరబద్ధం చేశారు. ఆ అక్షరాలు చదివిన ప్రజలు ఉత్తేజితులై ఉద్యమ బాట పట్టారు. ఇక్కడ కలం శక్తి పిడికిలికి బలాన్ని ఇచ్చింది.తెలంగాణ కవిత్వం కేవలం భావోద్వేగాలకే పరిమితం కాకుండా, ఒక చారిత్రక అవసరాన్ని నెరవేర్చింది. ఒక జాతి తన హక్కుల కోసం ఎలా పోరాడాలో నేర్పింది. రచయితలు తమ సాహిత్యం ద్వారా సాగించిన పోరాటం, అది ప్రజల్లో రేకెత్తించిన విప్లవాత్మక చైతన్యం.తెలంగాణ ప్రత్యేక గాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకూ నిజామాబాదు జిల్లా ఎప్పుడూ ఆగ్రభాగాన నిలిచింది. దశాబ్దాల క్రితం ఆనాడు నిజాం నవాబును ఎదిరించిన (ప్రజాకవి దాశరథి, ప్రముఖ నవలా రచయిత వట్టికోట ఆళ్వారుస్వామిలు అరెస్టయి, నిజామాబాదు ఖిల్లా జైల్లో నిర్బంధంలో వున్నప్పుడు వారి ధిక్కార స్వరాల్ని ఈ జిల్లా ఉద్యమకారులు వారసత్వంగా స్వీకరించారు."తెలంగాణ మలిదశ ఉద్యమం (2001-2014) కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదు, అది ఒక గొప్ప సాంస్కృతిక మరియు సాహిత్య పునరుజ్జీవనం. ఈ కాలంలో వెలువడిన కవిత్వం ప్రజలను చైతన్యపరచడంలో, గుండెల్లో పోరాట పటిమను నింపడంలో కీలక పాత్ర పోషించింది.

**II.కీలక పదాలు**:ఉద్యమ కవిత్వం, అస్తిత్వం, చైతన్యం, మలిదశ, విపక్ష, ప్రాంతీయ బావన, యాస, అమితోత్సాహం, దిక్కారం

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

**III.**పరిధి : నిజామాబాద్ జిల్లాకు చెందిన రచయితలు ముద్రించబడిన పుస్తకాలు మరియు కవిత సంకలనాలు

**IV.ఉపోద్ఘాతం:**

దాశరథి రూపంలో ఇందూరు జిల్లాకు ఏడు దశాబ్దాల కిందటే అద్భుతమైన తెలంగాణ చైతన్యం అందింది. అది ఈ జిల్లా సాహిత్యానికి వరం. దాశరథి కృష్ణమాచార్యులు 1947 డిసెంబరు మాసంలో నిజామాబాదు జైలుకు తరలించబడ్డాడు. జైల్లో గోడలపై బొగ్గుతో పద్యాలు రాయడం మొదలుపెట్టాడు. నిజాం నవాబు పెంచి పోషిస్తున్న ఫ్యూడల్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ కవిత్వం రాసాడు. నిప్పులు కురిపించే పద్యాలల్లినాడు. తెలంగాణము రైతుదేనని ధైర్యంగా ప్రకటించాడు. ముసలినక్కకు రాచరికం దక్కదని హెచ్చరించాడు. జైలు గోడల మీద రాసిన ఈ పద్యం అప్పుడే కాదు. మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ వెయ్యేనుగుల బలాన్నిచ్చింది.

ఓ నిజాము పిశాచమా! కానరాడు
నిన్నుబోలిన రాజు మాకెన్నడేని
తీగలను తెంపి అగ్నిలో దింపినావు
నా తెలంగాణ కోటి రత్నాలవీణ! [1]

నిజాం రాజు జన్మజన్మాల బూజు' అనీ, 'దిగిపోవోయ్ దిగిపోవోయ్" [2] అనీ ధిక్కార కవిత్వమై నిజాం నిరంకుశ పాలనపై గర్జించడంతో దాశరథిని అరెస్టు చేసి జైలుకు పంపాడు నిజాం నవాబు. 1947-48లో ఆయన ఇందూరు జైలులో శిక్ష అనుభవించాడు. వరంగల్ కారాగారం నుండి దూరంగా ఉంచాలని ఆయనను నిజామాబాదు ఖిల్లాజైలుకు పంపించారు. ఆయనతో పాటు వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఇదే జైలులో బంధించబడ్డాడు. వారిద్దరూ బంధువులే కాక ఉద్యమంలో, సాహిత్యంలోనూ ఆత్మబంధువులు, వారి ఆలోచనలు, రచనలు ఇక్కడి కవులను ఆనాడే కాదు, నేటికీ ప్రభావితం చేస్తున్నాయి.

అమితోత్సాహమునన్ పురాతన చరి
త్రాంకమ్ములన్ జూడ ప
శ్చిమ చాళుక్య మహేంద్రతేజము విశా
సించెన్ ప్రభాతారుణార్యమ దివ్యద్యుతివోలె: ఇందుపుర దు
ర్గద్వార తీరాల ఆంధ్ర మహారాష్ట్ర నృపాలు రెత్తి రసిద్ధా
రాపూర మిచ్చోటనే, [3]

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

పురాతన చరిత్ర పుటలను అమితోత్సాహంతో తిరగేస్తుంటే, పశ్చిమ చాళుక్యుల కాలం నాటి తెలుగు వెలుగులు ఉదయ సూర్యుని దివ్య కాంతిలా ప్రకాశిస్తున్నాయి. ఇందుపుర కోట ద్వారాల వద్ద ఆంధ్ర మహారాష్ట్ర రాజులు తలపడి, తమ కత్తుల వేటుతో రక్తధారలను ఇక్కడే పారించారు.

నిజామాబాద్ (ఇందూరు) జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత చైతన్యవంతమైన పాత్ర పోషించింది. భౌగోళికంగా ఉత్తర తెలంగాణకు ముఖద్వారంగా ఉన్న ఈ జిల్లా నుండి అనేకమంది కవులు, కళాకారులు తమ అక్షరాలతో ఉద్యమానికి ఊపిరి పోశారు. నిజామాబాద్ జిల్లా సాహితీ గడ్డపై పుట్టిన కవులు తమ కవిత్వంలో ప్రాంతీయ అస్తిత్వాన్ని, దోపిడీపై ధిక్కారాన్ని బలంగా వినిపించారు.

**1. సాహిత్య సంస్థల పాత్ర**

నిజామాబాద్ లో 'ఇందూరు భారతి' వంటి సాహిత్య సంస్థలు ఉద్యమ కాలంలో అనేక కవి సమ్మేళనాలు నిర్వహించాయి.ప్రతి చిన్న గ్రామంలో కూడా ధూంధాం కార్యక్రమాలు నిర్వహించి, పాటల ద్వారా ఉద్యమ సందేశాన్ని పంపారు.జిల్లా కేంద్రంలో జరిగిన అనేక సాహిత్య సభలు రాష్ట్రవ్యాప్త చర్చలకు దారితీశాయి.కేవలం కవిత్వం మాత్రమే కాదు, ఇక్కడి పల్లెల్లో పుట్టిన జానపద పాటలు ఉద్యమానికి పెద్ద ఎత్తున మద్దతును కూడగట్టాయి. జిల్లాలోని స్థానిక భాషా సౌందర్యం (యాస) ఆ పాటలకు మరింత బలాన్ని ఇచ్చింది.

నిజామాబాద్ జిల్లాకు గొప్ప సాహిత్య నేపథ్యం ఉంది. ధూం-ధాం: ఇక్కడి కళాకారులు ఒగ్గు కథలు, చిందు భాగవతం మరియు జానపద పాటల ద్వారా పల్లె పల్లెను తట్టి లేపారు. జిల్లాలో మాట్లాడే ప్రత్యేకమైన 'ఇందూరు యాస'ను సాహిత్యంలో భాగంగా మలచి, తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలనే తపనను కవులు చాటారు.

**2.డా. కాసర్ల నరేశ్ రావు:**

డా.కాసర్ల నరేశ్రావు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని ఆయా సందర్భాలలో వినిపించిన కవితలనీ, ప్రచురింపబడిన కవితలనీ కలిపి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'కాగడా' పేరుతో పుస్తకం తీసుకువచ్చారు. 35 కవితలలో ప్రతి కవిత ఉద్యమ తీవ్రతను సూచించింది. తెలంగాణ ఆర్తిని ఈపుస్తకం తెలియజేస్తోంది.

నిజాము రాజ్యపు నిరంకుశత్వం

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

రజాకర్ల కడురాక్షసత్వం
ఎదిరించిన మన వీరులతత్త్వం
మదిని నింపుకొని ముందడుగేద్దాం[4]

అంటూ... "దగా పడిన తెలంగాణ" అనే కవిత్వంలో నిజాం నిరంకుశ పాలనకు, రజాకర్ల అరాచకాలకు ఎదురునిలిచిన వీరుల పోరాట స్ఫూర్తిని చాటే అద్భుతమైన పంక్తులు ఇవి.

తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి ఎందరో యోధుల ధైర్యం మనకు ఎప్పటికీ మార్గదర్శకం. వారి త్యాగాలను స్మరించుకుంటూ, అదే తెగువతో ముందడుగు వేయడం మన బాధ్యత.

ఊరులు ఉద్యమయేరులు కాగా
వాడలు పొంగే గీతములవగా
నడుం బిగించిన జనసామాన్యం
తుడుం దెబ్బయై కదిలొస్తుంటే
నగరాలన్నీ రగిలే గుండెల
ఎగరేసిన జండాలై కదలగ [5]

ఈ వాక్యాలు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలోని ఉద్వేగాన్ని, ప్రజా చైతన్యాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన కవితా పంక్తులు.పల్లెలు, గ్రామాలు అన్నీ ఒక్కటై ఉవ్వెత్తున ఎగిసిపడే ఉద్యమ నదుల్లా (యేరులు) మారాయని,నగరాల్లోని ప్రతి వీధి, ప్రతి వాడ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చే పాటలతో, నినాదాలతో హోరెత్తిపోతున్నాయని సామాన్య ప్రజలందరూ ఏకమై, పట్టుదలతో పోరాటానికి సిద్ధమయ్యారు.. ప్రజలంతా ఆ తుడుం శబ్దంలా గర్జిస్తూ, శత్రువుపై విరుచుకుపడేలా కదిలి వస్తు, కోపంతో రగిలిపోతున్న ప్రజల ఆవేదనకు, ఆశయాలకు ప్రతీకలైన జండాల వలె పోరాట పథంలో సాగుతున్నాయని దీని అర్థం.

'నన్ను వెక్కిస్తున్నది

నాల్గు దశాబ్దాల మహోజ్వల
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను
ఏ పుస్తకం ఎందుకు ముద్దాడ లేదని?
నన్ను ప్రశ్నిస్తున్నది

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

నిజాం రాజుల దాష్టీకాల్లో
నిద్దురవోయిన నిజాలనిగ్గు
ఏ అక్షరం తేల్చిందని?
రక్తసంతకంతో త్యాగమైపోయిన
వీరుల ప్రాణాల చరిత్ర
ఎందుకు శాపగ్రస్తమయ్యిందని?
రాజుల పాదాలకింద
చిందురాక్షసంగా నలిగిన తెలంగాణ పల్లెలు..[6]

'నన్ను వెక్కిస్తున్నది నాల్గు దశాబ్దాల మహోజ్వల "ఈ వాక్యాలు అన్నది ప్రముఖ కవి, విమర్శకులు చేకూరి రామారావు (చేరా),తెలంగాణ సాయుధ పోరాటం (1946-51) వంటి గొప్ప చరిత్రను తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా నవలల్లో తగినంతగా చిత్రించలేదనే ఆవేదనతో ఆయన ఈ మాటలన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి యొక్క మాటలను తీసుకొని ఒక కవిత్వం లాగా మలిచాడు కాసర్ల నరేష్ రావు గారు ,నిజాం రాజుల, రజాకార్ల అరాచకాలను అప్పట్లో ఎదిరించి రాసిన వార్తాపత్రిక మరియు ప్రజా కవిత్వం. ముఖ్యంగా 'రైతు' పత్రిక ద్వారా బద్ధం ఎల్లారెడ్డి, అలాగే సురవరం ప్రతాపరెడ్డి వంటి వారు తమ కలం ద్వారా నిజాలను నిలదీశారు. దాశరథి కృష్ణమాచార్య తన జైలు గోడల మీద రాసిన "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అనే అక్షరం నాటి అణచివేతను ప్రపంచానికి చాటిచెప్పింది రక్తంతో సంతకం చేసిన వీరుల చరిత్ర చాలా కాలం పాటు రాజకీయాల వల్ల విస్మరించబడింది. నిజాం అరాచకాల కంటే సాయుధ పోరాటంలోని సిద్ధాంతాలకే ఎక్కువ ప్రాధాన్యత దక్కడం వల్ల, పల్లెల్లో ప్రాణాలు వదిలిన సామాన్య వీరుల గాథలు పాఠ్యపుస్తకాల్లోకి ఎక్కక 'శాపగ్రస్తం'గా మిగిలిపోయాయి అనే చక్కగా విశ్లేషించారు.

'బొగ్గురాతలతో
దాశరథి పద్యమై వెల్గితే,
బోలెడు వాతలతో వట్టికోట వీపు
గాయమై మిగిలేది!
నిజామాబాద్ ఖిల్లా జైల్లో
రజాకర్ల వికృతదాడిలో

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

దాశరథిని రక్షించిన ధీరుడు - వట్టికోట!
మా నిజామాబాద్ నీ కలంలో నిలిచి
ప్రజలమనిషి నవల అయ్యింది.
నీ పాద స్పర్శతో తడిసి
అగ్నిపునీత అయ్యింది
వట్టికోట! [7]

జైలులో రజాకర్లు దాశరథి కృష్ణమాచార్యపై దాడి చేయబోగా, వట్టికోట అడ్డుపడి ఆ దెబ్బలను తన వీపుపై అనుభవించి దాశరథిని కాపాడారు. ఆ సమయంలోనే జైలు గోడలపై బొగ్గుతో దాశరథి ప్రసిద్ధ పద్యం "ఓ నిజాము పిశాచమా కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని" రాశారు

వట్టికోట తన జైలు జీవిత అనుభవాలను, ప్రజల కష్టాలను మేళవించి 'ప్రజల మనిషి' అనే చారిత్రాత్మక నవలను రాశారు ఈ నవల తెలంగాణ జనజీవన చిత్రణకు, అణచివేతకు వ్యతిరేకమైన పోరాటానికి నిలువుటద్దం

"నిలిచిన అక్షరాలు
ఇప్పుడు ఎరుపెక్కాయి
లక్షల పిడికిళ్ళ చైతన్యమై
అక్షరాలిప్పుడు రోడ్డెక్కాయి!
అమ్మ ఒడి నుండి అలా నడుస్తూ వచ్చిన
తెల్లని బాల్యబాలపాన్ని అక్కున చేర్చుకొని
బ్రతుకును దిద్దించే క్రమంలో
తమ పలకహృదయంపై నిలబెట్టుకొని
బాల్యాన్ని.. బాధ్యతా దీపంగా వెల్గించింది
ఈ అక్షరాలే...[8]

"అక్షరాలు ఎరుపెక్కాయి" అనే కవితలు కాసర్ల గారు చాలా చక్కగా సామాజిక బాధ్యతను చెప్పారు..అమ్మ ఒడిలో మొదలైన పలక-బలపం ప్రయాణం, ఒక పసివాడిని బాధ్యతాయుతమైన పౌరుడిగా మార్చే క్రమాన్ని అక్షరాలు కేవలం పుస్తకాల్లోనే ఉండిపోకుండా, అన్యాయం జరిగినప్పుడు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

"ఎరుపెక్కి లక్షల పిడికిళ్లయ్యాయి" అనడం జ్ఞానం కేవలం సిద్ధాంతం కాదని, అది సమాజంలో మార్పు కోసం గొంతెత్తే ఆచరణ అని ఈ మాటలు ధ్వనింపజేస్తున్నాయి అక్షరం అంధకారాన్ని చీల్చే "అగ్నిశిఖ" అని ఈ కవిత నిరూపిస్తోంది.

"ఇది తెలంగాణ స్వారాష్ట్రకేప్సితమ్ము

ఇది తెలంగాణ కేతన హృదయ స్వరము

ఇది తెలంగాణ ఘనభాష కదనఫలము

ఇది తెలంగాణ రాగాల మధురదినము[9]

ఈ గేయం ద్వారా తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిన వేళ కలిగిన ఉద్వేగాన్ని, భాషా సంస్కృతుల విజయాన్ని,మరియు ఆ రోజటి చారిత్రక ప్రాధాన్యతను ఎంతో రమ్యంగా వివరించారు.

**3.ఘనపురం దేవేందర్:**

నిజామాబాదు జిల్లాలో మలి తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని అనేక సభల్లో ఉద్యమ గళాన్ని వినిపించిన కవి ఘనపురం దేవేందర్. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తన కవితలన్నీ 'ఘన తెలంగాణ' పేర పుస్తకంగా ప్రచురించారు. ఈ పుస్తకానికి కల్వకుంట్ల కవిత, డాక్టర్ నందిని సిధారెడ్డి, విపి చందర్రావు, దేశపతి శ్రీనివాస్ ముందు మాటలు అందించారు. ఆయన కవితలన్నీ ఎలాంటి అలంకార ముసుగుల్లేకుండా వున్నదున్నట్టు దూసు కొస్తున్నట్టుగా ఉన్న అక్షరాలు భావాలను సూటిగా తెలుపుతాయి ఘనపురం కవిత్వంలో దోపిడీదారుల కుటిలమైన చరిత్రను ఆయన కవిత్వంలో బట్టబయలు చేసాడు.

సమైక్య చీకట్లను చీల్చి
సీమాంధ్ర మేఘాలను తరిమి
విజయపు దిశపై ఉదయించిన
వెచ్చని రవిబింబం నా తెలంగాణ
నా తెలంగాణ... మన తెలంగాణ
అదే అదే ఘన తెలంగాణ[10]

సమైక్య రాష్ట్రం' (ఆంధ్రప్రదేశ్‌లో కలిసి ఉన్న కాలం) లో తెలంగాణ అనుభవించిన వివక్ష లేదా అణచివేతను 'చీకటి'తో పోల్చారు. ఆ బంధనాలను తెంచుకుని బయటకు రావడాన్ని చీకట్లను

చీల్చడంగా వర్ణించారుక్లుప్తంగా చెప్పాలంటే, ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత వివక్షను అధిగమించి, స్వయంపాలనలో సగర్వంగా ఉదయించిన విజయ కేతనం నా తెలంగాణ అని కవి భావం.

అణిచివేత రాపిడిలో

పురుడు పోసుకునేది ఉద్యమం
కండకావరంతో కూడిన ఉన్మాదం
తెలంగాణ పోరు
తిరగబడ్డ బిడ్డ గర్జన
సమైక్యాంధ్ర తీరు
తిన్నదరగక చేసే విసర్జన[11]

అణిచివేత ఎక్కడైతే తీవ్రమవుతుందో, ఆ ఘర్షణ (రాపిడి) నుంచే ఒక బలమైన ఉద్యమం పుడుతుందని చాలా శక్తివంతంగా చెప్పారు.తెలంగాణ బిడ్డల పోరాటాన్ని ఒక సింహ గర్జనతో, ఆత్మగౌరవ ప్రతీకగా వర్ణించారు. సమైక్యాంధ్ర పాలనను, వారి అహంకారాన్ని (కండకావరం) ఎండగడుతూ వీరు వాడిన పదజాలం ఆనాటి ప్రజల ఆగ్రహానికి అద్దం పడుతోంది.

మా నీళ్ళుదాగి
మా ఉద్యోగాలు దొబ్బి
మా నిధులను
కైకర్యం చేసి బలిసిన మీకు
విశ్వాసమెందుకు లేదురా
మీకన్నా శునకాలే మేలురా[12]

తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉన్న బలమైన ఆవేదన మరియు ఆక్రోశాన్ని ఈ మాటలు ప్రతిబింబిస్తాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు ప్రధాన అంశాల చుట్టూనే దశాబ్దాల పోరాటం సాగింది. తమకు దక్కాల్సిన వనరులు మరియు అవకాశాలు ఇతరుల పాలవుతున్నాయనే కోపం నుండి వచ్చిన ఆవేదన ఇది.సాధారణంగా ఇలాంటి మాటలు అన్యాయానికి గురైనప్పుడు వచ్చే తీవ్రమైన ప్రజా నిరసనను తెలియజేస్తాయి. ఆనాటి పరిస్థితుల్లో సామాన్యుడికి కలిగిన అన్యాయాన్ని ప్రశ్నించడానికి ఇవి ఆయుధాలుగా మారాయి.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

కవిత్వం రాస్తేనే చాలదు
వ్యక్తిత్వం పరిమళించాలి
ఉద్యమం బోనం ఎత్తుకుంటే చాలదు
నీతి నిప్పులపై నడవగలగాలి[13]

కేవలం అందమైన కవిత్వం రాస్తే సరిపోదు, ఆ కవిత్వానికి తగ్గట్టుగానే కవి వ్యక్తిత్వం కూడా సుగంధంలా (పరిమళం) పదిమందికి ఆదర్శంగా ఉండాలి.చెప్పే మాటకి, చేసే పనికి మధ్య పొంతన ఉండాలని ఆయన ఈ పంక్తుల ద్వారా ప్రబోధించారు.

4.తిరుమల శ్రీనివాస్ ఆర్య:-

ఇందూరు విరజిమ్మిన నిప్పుకణికలు వలసాధిపత్యం మీద తిరుగుబాటు పై గర్జించిన గంభీర స్వరం తిరుమల శ్రీనివాస్ ఆర్య,ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కేవలం అస్తిత్వ ఉద్యమమేకాదు. హక్కుల ఉద్యమం. స్వపరిపాలనా చైతన్యం. కవులు ఆవేశంతో గొంతు కలపటం కాదు. తెలంగాణ బతుకు చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నరు. ఉద్యమనేపథ్యాన్ని గుండెలు కరిగేలా రూపు గడుతున్నరు. శ్రీనివాస్ ఆర్య ఆర్ద్రతతో అడుగుతరు. ఆవేశంతో కడుగుతరు.

నా తెలంగాణ గడ్డకై
ఉస్మానియా బిడ్డలు
ఉరితాళ్లను ముద్దాడితే
అధికార మలంలో
దొర్లుతున్న పందులు తెలంగాణ నేతలు[14]

పదునైన మాటలతో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను, నాటి త్యాగాలను వీరు గుర్తుచేస్తున్నారు. స్వరాష్ట్రం కోసం ఉస్మానియా విద్యార్థులు ప్రాణాలర్పించిన తీరు, వారి బలిదానాల పునాదులపై వెలసిన అధికారం నేడు అనుభవిస్తున్న వారి వైఖరిని ప్రశ్నిస్తూ సాగుతున్న ఈ వాక్యాలు ఆనాటి ఉద్వేగాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

ఉరితాళ్లను తొక్కిపెట్టి
లక్ష్యానికి గురిపెట్టు
విద్యార్థుల చితిమంటలు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ఈ ద్రోహులకు చలిమంటలు[15]

విప్లవాత్మక భావజాలాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇవి ముఖ్యంగా విద్యార్థి ఉద్యమాలు లేదా సామాజిక పోరాటాల సందర్భంలో వాడే ఉద్వేగభరితమైన కవితా పంక్తులు.నిజాం వ్యతిరేక పోరాటం, తెలంగాణ మలిదశ ఉద్యమం లేదా విప్లవ కవిత్వంలో (శ్రీశ్రీ, గద్దర్ వంటి వారి రచనల స్ఫూర్తితో) కనిపిస్తుంటాయి. విద్యార్థుల త్యాగాలను స్వార్థ రాజకీయాలకు వాడుకునే వారిని హెచ్చరించడానికి ఇవి ప్రతీకలు.

5.నాళేశ్వరం శంకరం:-

నాళేశ్వరం శంకరం 'అస్తిత్వానికి అంత్యక్రియలు, దుఃఖం నిత్యం కాదు, అమరుని నిర్వచనం' అనే మూడు కవితలను అందించారు. 'మేము ఇప్పుడు స్వదేశంలోనే పరాధీనం. అస్తిత్వంలేని అనాథలం' అంటూ తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. తెలంగాణ భూమి ఏవిధంగా ఆక్రమణకు గురైందో కవిత్వీకరించారు. అణిచివేతకు అంతిమ పరిష్కారం కోరుకున్నారు.

మెల్లిమెల్లిగా మా కన్నీళ్ళ కళ్ళలోంచి
అదృశ్యమైపోతోంది మాత్రం మా నేలనే!
మేమిప్పుడు స్వదేశంలోనే పరాధీనులం
అస్థిత్వం లేని అనాధలం[16]

ఈ మాటలు వింటుంటే గుండె బరువెక్కుతోంది. సొంత గడ్డ మీద ఉంటూనే పరాయివాళ్లు అయిపోవడం, మన అస్థిత్వాన్ని కోల్పోవడం అనేది వర్ణించలేని వేదన. దీనిని నాళేశ్వరం గారు చాలా చక్కగా వివరించారు

రక్తపు కూడుకు సైమరిగిన రాజ్యాంగేతర శక్తులే
ప్రాంతాలతో పాటు మనుషుల పీకల్ని కూడా పిసుక్కొని తింటున్నవి![17]

ఈ మాటలు చాలా లోతైన ఆవేదనను వ్యక్తం చేస్తున్నాయి. సమాజంలో లేదా రాజకీయాల్లో వ్యవస్థను ధిక్కరించి, స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకునే "రాజ్యాంగేతర శక్తుల" ఆగడాలను ఈ వాక్యం ఎండగడుతోందిప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం, మనుషుల మధ్య విభేదాలు సృష్టించడం ద్వారా తమ ఉనికిని కాపాడుకునే శక్తుల పట్ల ఉన్న తీవ్ర వ్యతిరేకతను ఈ మాటలు ప్రతిబింబిస్తున్నాయి.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

6.ఐనంపూడి శ్రీలక్ష్మి:-

అయినంపూడి శ్రీలక్ష్మి 'విముక్తి వేదం, మూడు బతుకులు, అనాది గీతం-కొత్త చిగురు - పచ్చని ఆశ' కవితలలో బతుకమ్మ పూలన్నీ మార్చ్ ఫాస్ట్ చేస్తున్న సైనికుల్లా ఒకదాని పక్కన ఒకటి పేర్చుకుని మహా ప్రాకారం నిర్మాణానికి ఇటుకలుగా మారుతాయనీ, ఉద్యమ గొంతుకను వినదిస్తాయనీ పేర్కొన్నారు. ప్రతి పోరాటంలో త్యాగాలు నిలిచి పోతాయనీ, ప్రజల ఆకాంక్ష నిజమవుతుందనీ అన్నారు.

గుండె అంతా రగిలి పిడికిలి బిగిసింది
దగాపడ్డ తెలంగాణ దిగులు మబ్బుల్ని ఛిద్రం చేసి
దిక్కులు పిక్కటిల్లే రణన్నినాదమైంది
విముక్తి వేదాన్ని స్వేచ్ఛా శ్లోకంగా గర్జిస్తుంది[18]

తెలంగాణ ఉద్యమ ఉద్వేగాన్ని, ఆవేశాన్ని అద్భుతమైన పదాలతో పలికించారు. ఈ కవితా పంక్తులు పోరాట పటిమను, అన్యాయంపై ఎదిరించిన సాహసాన్ని కళ్లకు కడుతున్నాయి.

7. గంట్యాల ప్రసాద్:-

గంట్యాల ప్రసాద్ అధిక్షేపం నింపుకున్న కవిత 'వీళ్ళనేమనాలి'. తెలంగాణ అస్తిత్వాన్ని మాయం చేస్తూ, వనరులను కొల్లగొడుతూ, వాళ్ళనే నిందించే వలస పాలకుల దుశ్చర్యలను ఎండగట్టారు.

కణకణ మండే
నాకంఠాన్ని చేరు
నిప్పులు రాజేసే
పాటను నేనౌతా
బానిస బతుకుల
ముక్తి గీతిని నేనౌతా...[19]

శతాబ్దాలుగా అణచివేతకు, దోపిడీకి గురై "బానిస బతుకులు" ఈడుస్తున్న సామాన్య ప్రజల పక్షాన నిలబడి, వారిని మేల్కొల్పే ఒక శక్తివంతమైన ఆయుధంగా తన కవిత్వాన్ని/పాటను కవి అభివర్ణిస్తున్నారు.

8. శారద హనుమండ్లు:-

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

డా. శారదాహన్మాండ్లు 'ఎర్రగాజులు, గుడిసెగుండెకోత, రాజిన కొలిమి, తెలగాడం ఆత్మ' కవితలను అందించారు. ఉద్యమంలో మహిళలు నిర్వహిస్తున్న పాత్రను కవిత్వీకరించారు. ఊయలలూపే గాజులు నల్ల గొంగడి వేసి విప్లవగీతమై వేదికపై ఘల్లుమంటున్నాయనీ, బతుకమ్మ ఆడిన గాజులు బతుకు పోరుకై సమ్మె జేస్తున్నాయని, ఎర్రగాజు ఉద్యమసూర్యుడై ఉదయించిందని చితికిన బతుకుల తీగలను సవరించుకుందామంటే జీవన దారాలే ఉరి తాళ్ళవుతున్నాయనీ తెలంగాణ గోసను తెలిపారు.

పుట్టిన పోరుగడ్డపై
గాజులు కవాతు జేస్తున్నై
అహం అమాయకత్వాన్ని
ఎక్కిరించింది[20]

ఈ కవితా పంక్తులు చాలా లోతైన భావాన్ని, సామాజిక స్పృహను కలిగి ఉన్నాయి. ఇది అధికార గర్వానికి, సామాన్యుల తిరుగుబాటుకు మధ్య జరుగుతున్న సంఘర్షణను ప్రతిబింబించే శక్తివంతమైన కవితలా ఉంది.

**V.ముగింపు:**

నిజామాబాద్ జిల్లా కేవలం రాజకీయ పోరాటానికే పరిమితం కాలేదు. ఆర్థిక దోపిడీని ఎండగట్టడంలో, సాగునీటి హక్కుల కోసం పోరాడటంలో మరియు సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడుకోవడంలో ఈ జిల్లా తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది. నేడు తెలంగాణాలోని ప్రధాన పర్యాటక మరియు విద్యా కేంద్రంగా వెలుగొందుతున్న ఈ జిల్లా, అప్పటి పోరాటాల ఫలితమే..

నిజామాబాద్ జిల్లా కవిత్వం కేవలం అక్షరాల కూర్పు కాదు, అది ఇక్కడి ప్రజల ఆత్మగౌరవ ప్రకటన, అన్యాయం జరిగిన ప్రతిసారి ఈ జిల్లా సాహిత్యం ఒక నిప్పుకణికలా మారి పోరాటాన్ని రగిలించింది.

**VI.పాద సూచికలు:**

1. దాశరథి కృష్ణమాచార్యులు, "అగ్ని ధార" రైతుదే, సాహితీ మేకల, 1949 పుట -3

2.దాశరథి కృష్ణమాచార్యులు, "అగ్ని ధార" పదేపదే అనేస్తా !, సాహితీ మేకల, 1949 పుట -131

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

3.దాశరథి కృష్ణమాచార్యులు, "అగ్ని ధార" ఇందూపుర దుర్గము, సాహితీ మేకల, 1949 పుట -88

4. డా,, కాసర్ల నరేష్ రావు, " కాగడా " ఉద్యమ కవిత్వం, "దగా పడిన తెలంగాణ" కాసర్ల పబ్లికేషన్స్ ,నిజామాబాద్ 2016 పుట -12

5.డా,, కాసర్ల నరేష్ రావు, " కాగడా " ఉద్యమ కవిత్వం, "అర్ధ శతాబ్దపు పోరాటాన్ని" కాసర్ల పబ్లికేషన్స్ ,నిజామాబాద్ 2016 పుట -13

6.డా,, కాసర్ల నరేష్ రావు, " కాగడా " ఉద్యమ కవిత్వం, "చరిత్ర" కాసర్ల పబ్లికేషన్స్ ,నిజామాబాద్ 2016 పుట -19 & 20

7.డా,, కాసర్ల నరేష్ రావు, " కాగడా " ఉద్యమ కవిత్వం,"వట్టి కోట" కాసర్ల పబ్లికేషన్స్ ,నిజామాబాద్ 2016 పుట -23

8.డా,, కాసర్ల నరేష్ రావు, " కాగడా " ఉద్యమ కవిత్వం, "అక్షరాలు ఎరుపెక్కాయి" కాసర్ల పబ్లికేషన్స్ ,నిజామాబాద్ 2016 పుట-29

9.డా,, కాసర్ల నరేష్ రావు, " కాగడా " ఉద్యమ కవిత్వం,"తొలి పొద్దు" కాసర్ల పబ్లికేషన్స్,నిజామాబాద్ 2016 పుట-46

10. ఘనపురం దేవేందర్" ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం, ఘణపురం క్రియేషన్స్, నిజామాబాద్,2013 పుట-31

11.ఘనపురం దేవేందర్" ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం, స్వాభిమాన గీతం,ఘణపురం క్రియేషన్స్, నిజామాబాద్,2013 పుట-47

12.ఘనపురం దేవేందర్" ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం", ఇగ ఖతం" ఘణపురం క్రియేషన్స్, నిజామాబాద్,2013 పుట-73

13.ఘనపురం దేవేందర్" ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం", ఉద్యమ గంధం", ఘణపురం క్రియేషన్స్, నిజామాబాద్,2013 పుట-76

14.తిరుమల శ్రీనివాస్ ఆర్య,"నుడుగు పిడుగులు" తెలంగాణ ఆత్మఘోష "వేదం ప్రింటర్,నిజామాబాద్,2011పుట7

15.తిరుమల శ్రీనివాస్ ఆర్య "నుడుగు పిడుగులు" తెలంగాణ ఆత్మఘోష "వేదం ప్రింటర్,నిజామాబాద్,2011 పుట11

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

16. నలేశ్వరం శంకరం, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" అస్తిత్వానికి అంత్యక్రియలు"సాగర్ కళామందిర్ నిజామాబాద్ 2012, పుట -14

17. నలేశ్వరం శంకరం, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" దుఃఖం మిద్య కాదు"సాగర్ కళామందిర్ నిజామాబాద్ 2012, పుట-14

18. ఐనంపూడి శ్రీలక్ష్మి "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" విముక్తి వేదం"సాగర్ కళామందిర్ నిజామాబాద్ 2012, పుట-37

19. గంట్యాల ప్రసాద్, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం"అల్లరి ప◌ందిరి"సాగర్ కళామందిర్ నిజామాబాద్ 2012, పుట-48

20. శారదా హనుమండ్లు, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" ఎర్ర గాజులు"సాగర్ కళామందిర్ నిజామాబాద్ 2012, పుట-61.

VII. ఉపయుక్త గ్రంథాలు:-

1. దాశరధి కృష్ణమాచార్యులు, "అగ్ని ధార" రైతుదే, హైదరాబాద్ , 1949

2.దాశరధి కృష్ణమాచార్యులు, "అగ్ని ధార" పదేపదే అనేస్తా !, హైదరాబాద్ , 1949

3.దాశరధి కృష్ణమాచార్యులు, "అగ్ని ధార" ఇందూపుర దుర్గము, హైదరాబాద్ , 1949

4. డా,, నరేష్ రావు కాసర్ల, " కాగడా " ఉద్యమ కవిత్వం, "దగా పడిన తెలంగాణ" నిజామాబాద్ 2016

5.డా,, నరేష్ రావు కాసర్ల, " కాగడా " ఉద్యమ కవిత్వం, "అర్ధ శతాబ్దపు పోరాటాన్ని ,నిజామాబాద్ 2016

6.డా,, నరేష్ రావు కాసర్ల, " కాగడా " ఉద్యమ కవిత్వం, "చరిత్ర" ,నిజామాబాద్ 2016

7.డా,, నరేష్ రావు కాసర్ల, " కాగడా " ఉద్యమ కవిత్వం, "వట్టి కోట" ,నిజామాబాద్ 2016

8.డా,, నరేష్ రావు కాసర్ల, " కాగడా " ఉద్యమ కవిత్వం, "అక్షరాలు ఎరుపెక్కాయి" ,నిజామాబాద్ 2016

9.డా,, నరేష్ రావు కాసర్ల, " కాగడా " ఉద్యమ కవిత్వం, "తొలి పొద్దు",నిజామాబాద్ 2016

10. దేవేందర్ ఘనపురం" ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం, నిజామాబాద్,2013

11. దేవేందర్ ఘనపురం" ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం, స్వాభిమాన గీతం,నిజామాబాద్,2013

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

12.దేవేందర్ ఘనపురం" ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం", ఇగ ఖతం" నిజామాబాద్,2013

13. దేవేందర్"ఘనపురం ఘన తెలంగాణ" ఉద్యమ కవిత్వం", ఉద్యమ గంధం"నిజామాబాద్,2013

14. శ్రీనివాస్ ఆర్యతిరుమల, "నుడుగు పిడుగులు" తెలంగాణ ఆత్మఘోష "నిజామాబాద్, 2011

15. శ్రీనివాస్ ఆర్య తిరుమల "నుడుగు పిడుగులు" తెలంగాణ ఆత్మఘోష ",నిజామాబాద్, 2011

16. నలేశ్వరం శంకరం, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" అస్తిత్వానికి అంత్యక్రియలు"నిజామాబాద్ 2012

17. నలేశ్వరం శంకరం, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" దుఃఖం మిద్య కాదు" నిజామాబాద్ 2012

18. ఐనంపూడి శ్రీలక్ష్మి "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" విముక్తి వేదం" నిజామాబాద్ 2012

19. గంట్యాల ప్రసాద్, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం"అల్లరి పందిరి" నిజామాబాద్ 2012

20. శారదా హనుమండ్లు, "కులాల కవాతు"ఉద్యమ కవిత్వం" ఎర్ర గాజులు" నిజామాబాద్ 2012